ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 08, జూన్ 2026 16 పేజీలు





# మౌలిక సదుపాయాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రూ.3.15 కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు

రూ. 33 కోట్లతో జాతీయ రహదారుల అనుసంధానం

ముదిగొండలో భూమి పూజలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ముదిగొండ జూన్ 7 ప్రభాతవార్త



2వ పేజీలో...

# తొలకరి పలకరించినా కదలని వ్యవసాయ శాఖ అధికారులు

రైతులకు సరిపడా అందుబాటులో లేని విత్తనాలు

డిమాండ్ కు తగ్గ విత్తనాలను నిల్వ ఉంచని వైనం

రైతులకు ఇక్కట్లు తప్పేలా లేవు.. అమాత్యా ఆలకించండి



2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఏడాది ఖరీఫ్ సీజన్ ఆలస్యం అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు ఊహల్లో ఉన్నారు.. కానీ అరుణ దేవుడు సీజన్ కు ముందే కనికరించాడు.... రెండు మూడు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి.... దుక్కులు దున్ని వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయి సీజన్ ఈ నెల 15 వరకు ప్రారంభమయ్యే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.... నైరుతి రుతుపవనాలు ఇప్పటికే కేరళ ను తాకినట్లు వార్తలు వెలువడుతున్నాయి మరికొద్ది రోజుల్లో తెలంగాణకు రుతుపవనాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు...












# కాలం మార్చలేని బంధం

**- 22 ఏళ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు**

**- పాములేరులో ఆత్మీయంగా న్యూస్కాలర్ కాన్వెంట్ స్కూల్ 2004 బ్యాచ్ సమ్మేళనం**



**సారపాక, ప్రభాతవార్త:** జీవిత ప్రయాణంలో ఎన్నో మలుపులు వచ్చినా, బాల్య స్నేహం మాత్రం ఎప్పటికీ వదిలంగానే ఉంటుందనే విషయాన్ని న్యూస్కాలర్ కాన్వెంట్ స్కూల్, మొరంపల్లిబంజర్‌కు చెందిన 2004 ఏడో తరగతి బ్యాచ్ విద్యార్థులు మరోసారి చాటిచెప్పారు. దాదాపు 22 ఏళ్ల తర్వాత పాములేరులో నిర్వహించిన గెట్ టు గెదర్‌లో పాల్గొని చిన్ననాటి అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు పాఠశాల ఆవరణలో కలిసి ఆడిపాడిన స్నేహితులు, నేడు ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో బిజీ జీవితాలు గడుపుతున్నప్పటికీ, పాత జ్ఞాపకాల పిలుపుతో ఒకేచోట చేరి భావోద్వేగ క్షణాలను పంచుకున్నారు. పాఠశాల రోజుల సరదా సంఘటనలు, గురువుల జ్ఞాపకాలు, సహచరులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పరస్పరం కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని, భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కాలం గడిచినా స్నేహానికి వయస్సు ఉండదని ఈ కలయిక మరోసారి నిరూపించింది. స్నేహం, ఆత్మీయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచిన ఈ సమావేశం అందరికీ మధుర జ్ఞాపకంగా మిగిలింది. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి ్మ, రాజేశ్వరి, ధనలక్ష్మి ్మ, సంధ్యారాణి, చంద్రశేఖర్ రెడ్డి, మోనిక, శైలజ, అనంత్, శ్రవణ్, చంటి, రఘురామిరెడ్డి, కృష్ణారెడ్డి, హేమంత్, రాజశేఖర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, ముకుందారెడ్డి, లక్ష్మి ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదీహారతి ఎంతో ప్రతిష్టాత్మకమైనది



**భద్రాచలం,ప్రభాతవార్త:** శ్రీ సీతారాముల వారి సన్నిధి ప్రముఖ దివ్య క్షేత్రం భద్రాచలంలో ప్రవహిస్తున్న పుణ్య గౌతమి మహాముని, వరప్రదాయని గోదావరి నదికి శ్రీరామునికి బహు ప్రీతికరమైన బహుళ సప్తమి శుక్లపక్షం ఆదివారం నాడు నిర్వహించే గోదావరి నదీహారతినీ కనులారా వీక్షి ంచే భక్తులకు ఎంతో ప్రతిష్టాత్మక మైనదని పురోహితులు రామ వజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరుగుతున్న నదిహారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది, మరియు స్థానిక పురోహిత సంఘం పురోహితులు సహకరిస్తుండడంతో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిని చూడడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోందనీ ఆయన అన్నారు. పరాభవ నామ సంవత్సరం అధిక జేష్ట మాసం బహుళ సప్తమి శుక్లపక్షం ఆదివారం జరుగుతున్న ఈ పుణ్య కార్యం పురోహితులు గోదావరి హారతి విశేషాలను, అధిక జేష్ట మాసం బహుళ సప్తమి విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే వెలిగింప చేసి, భక్తులు స్మరించిన పూజా ద్రవ్యాలతో, శ్రీరాముని కి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. శాంతి మంత్ర పఠనం జరిపి గోదావరి హారతి కార్యక్రమాన్ని ముగించి రామ వజ్జల రవికుమార్ లక్ష్మి ్మ దంపతులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారని, పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సుబ్రమణ్యం శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, ప్రసాద్ శర్మ, కృష్ణ శర్మ ,తేజ శర్మ, హారతులు సమర్పించగా,స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు మరియు , అధిక సంఖ్యలోభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యం : మంత్రి అడ్లూరి

### ఏడాదిలోపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష ్యమని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ఏడాదిలోపు పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారుఆదివారం గొల్లపల్లి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో రూ.7.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న పెద్ద చెరువు తూము మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండిపోయాయని,అవి పూర్తి కాకపోవడంతో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సుమారు రూ.1,000 కోట్లు అవసరమవుతాయని, ఈ విషయమై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి లిఫ్ట్, మేడారం రిజర్వాయర్ నుంచి కొత్తపల్లి వరకు కాలువ పనులతో పాటు మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులను ఏడాదిలోపు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి ్మ చెక్కుల పంపిణీ



గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అందజేశారు. మండలంలోని 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయగా, 72 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.26 లక్షల 12 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాల కోసం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

### పోచమ్మ బోనాల్లో పాల్గొన్న మంత్రి

గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ ఎదురు బోనాల ఉత్సవాల్లో మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైండ్ల పూజారులు మంత్రికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ పోచమ్మ తల్లి చల్లగా కాపాడాలని మంత్రి ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ యాదవ్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.




## గిరిజన దర్బార్‌కు అధికారులంతా సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం ఐటీడీఏలో సోమవారం జరిగే గిరిజన దర్బార్‌కు అధికారులంతా సకాలంలో హాజరు కావాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అన్నారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని కోరారు. ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగే గిరిజన దర్బార్‌కు హాజరు కావాలని కోరారు.

## శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** తమిళనాడులోని కాంచీపురంలో ఉన్న శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయంలో ప్రవేశాలకు భద్రాచలంలో సోమవారం స్థానిక అంబాసత్రంలో స్పాట్ కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అహోబిలం మఠం నిర్వాహకులు తెలిపారు. 202627 సంవత్సరానికి గాను ఇంజనీరింగ్, బీఏ, మేనేజ్‌మెంట్, లా, సంస్కృతం, సైకెన్‌హెడ్ సైన్సెస్, ఇతర డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7708557707, 9701185609 లో సంప్రదించాలని కోరారు.

## రామాలయంలో మతపరమైన పోస్టులకు ధృవపత్రాల పరిశీలన

**- హైదరాబాద్‌లో పరీక్ష రాసేందుకు హాల్‌టికెట్ల అందజేత**

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:**



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఖాళీగా ఉన్న వైదిక సిబ్బంది పోస్టులకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిదృవీకరణ పత్రాలను పరిశీలించి హాల్‌టికెట్లు జారీ చేసే కార్యక్రమాన్ని దేవస్థానం అధికారులు ఆదివారం ప్రారంభించారు. ఆదివారం హాజరైన వారి దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాలను దేవస్థానం ఈఈవో భవానీరామకృష్ణ ఆధ్వర్యంలో పరిశీలన చేసారు. అనంతరం ఈ నెల 9న హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ పర్యవేక్షణలో జరిగే పరీక్షకు హాజరయ్యేందుకు హాల్ టికెట్లను జారీ చేశారు. అలాగే సోమవారం సైతం దరఖాస్తుదారుల ధృవీకరణ పత్రాలను పరిశీలించి హాల్ టికెట్లు జారీ చేయనున్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** సోమవారం డివిజన్ ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూ సమస్యల పరిష్కారం మరియు వ్యక్తిగత సమస్యలతోపాటు డివిజన్లోని వివిధ రకాల సమస్యల గురించి ప్రజలు లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ, సంబంధిత డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం నకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# అంగన్వాడీలలో నాణ్యమైన పోషకాహారం తప్పనిసరి

**జిల్లా ఆహార భద్రతాధికారి సునీత**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 07, ప్రభాతవార్త:**



అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఆహార భద్రతాధికారి సునీత స్పష్టం చేశారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, సమాజంలో చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమన్నారు. ఆహార నాణ్యత, భద్రతా ప్రమాణాలపై అంగన్వాడీ ఉపాధ్యాయులకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.




### పరిశుభ్రత, పోషక విలువలకు ప్రాధాన్యం

అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఆహార పదార్థాల నిల్వ, వంట తయారీలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం ద్వారా రక్తహీనత, పౌష్టికాహార లోపం వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

### నిరంతర పర్యవేక్షణ

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాల సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహార నియమాలు అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని సునీత వెల్లడించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, అంగన్వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని తక్షణమే తరలించి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

**మంచిర్యాల జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**వేమనపల్లి, జూన్ 07, ప్రభాతవార్త:**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని మంచిర్యాల జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండలం దేవులవాడ,వేమనపల్లి మండలం గొర్లపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ క్రమంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని త్వరితగతిన కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం తరలింపు కొరకు అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం వేమనపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి



అధికారులతో కలిసి వరి ధాన్యం తరలింపునకు కావలసిన రవాణా సౌకర్యానికి సంబంధించిన కార్యాచరణ పరిశీలించి, రవాణా గుత్తేదారులతో చరవాణి ద్వారా మాట్లాడి అదనపు లారీలను కేటాయించాలని, రానున్న వర్షాకాలం దృష్ట్యా కొనుగోలు చేసిన వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన ఈరోజు రాత్రి కల్లా తరలించి జిల్లాలో కొనుగోలు ప్రక్రియ ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

**ప్రభాత వార్త కోనరావుపేట:**



తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సీనియర్ నాయకుడు నూనె మల్లేష్ యాదవ్, మండల ఇంచార్జ్ కులేరు వినయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ అబ్జర్వర్ ఎత్తరి మారయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ వరద సతీష్ కుమార్, సంకెపల్లి సుమలత సుధాకర్ శర్మ, గుంటుక సంపత్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన "పాంచజన్యం"లో భాగంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత కరెంట్, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీకి ప్రజాదరణ మరింత పెరుగుతుందని, ప్రజలు పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తోట కనకయ్య, సాలెంద్ర నవీన్, లక్కం సతీష్, సాయి ప్రణీత్, బయికడి ఆంజనేయులు, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల రమేష్, కదిరే భాస్కర్, జావీద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన జగిత్యాల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన కరీంనగర్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ అలామ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కు చెందిన నలుగురు విద్యార్థులు కరాటే లో సత్తాచాటి బ్లాక్ బెల్ట్ సాధించారు.కరీంనగర్ లోని వివేకానంద రెసిడెన్సియల్ స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీల్లో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రధాన శిక్షకుడు మర్రిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎస్.చక్రి ,కె. సాయి చరణ్, బి. సౌమిత్ రాజ్, కె. చైతన్య విశేష ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ కైవసం చేసుకున్నారు.ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ కే వసంత్ కుమార్ బ్లాక్ బెల్ట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు.బ్లాక్ బెల్ట్ సాధించిన జగిత్యాల విద్యార్థులను కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ అలం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని ముఖ్యంగా యువత వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని అమ్మాయిలు ఆత్మ రక్షణ విద్య కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ మరిపెల్లి లింగయ్య, ఎంఎ మన్నన్, అనంతుల కాంతారావు, నరేష్,రాజశేఖర్,సంతోష్,రాము,తదితరులు పాల్గొన్నారు.



## విద్యా బోధనకు దరఖాస్తులకు ఆహ్వానం

**చందుర్తి / ప్రభాతవార్త:**

ప్రాథమిక పాఠశాలలో పూర్వ బోధకుల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానించినట్లు మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో నూతనంగా మంజూరైన నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్గల్, నర్సింగాపూర్,జోగాపూర్, సనుగుల పాఠశాలలో బోధించడానికి మహిళా బోధకులు,ఆయాల నియామకానికి దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక బోధకులకు ఇంటర్మీడియట్, లేదా దానికి సమానమైన ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్, ప్రైమరీ టీచింగ్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆయా పోస్టుల నియామకానికి ఏడవ తరగతి చదివి ఉండాలన్నారు. పోస్టుల నియామకానికి గరిష్ట వయస్సు 44 సంవత్సరాలు కాగా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారికి నిబంధనల మేరకు సడలింపు అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు అదే గ్రామానికి చెందిన వారై ఉండాలన్నారు.దరఖాస్తులకు సంబంధించిన పత్రాలతో 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మండల విద్యా వనరుల కేంద్రంలో సమర్పించాలని పేర్కొన్నారు.

## గాలి దుమారంలో పోలీసుల తక్షణ స్పందన

**రోడ్డుపై కూలిన చెట్ల తొలగింపు**

**ప్రజల భద్రతకు ప్రాధాన్యం**

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలో ఆదివారం సాయంత్రం వీచిన భారీ గాలిదుమారం కారణంగా పలుచోట్ల చెట్లు రహదారులపై కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న వెంటనే వేములవాడ రూరల్ ఎస్సై వెంకటరాజం ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు.నాగయ్యపల్లి గ్రామంలో కూలిన చెట్లను తొలగించే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం కూడా పాల్గొని పోలీసులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షి ంచారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గంటల్లోనే పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి రహదారులను సాధారణ రాకపోకలకు అనుకూలంగా మార్చారు. గాలి దుమారం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి సహాయక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతే తమ తొలి లక్ష ్యమని, ఎలాంటి విపత్తు వచ్చినా ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.స్థానికులు పోలీసుల తక్షణ స్పందనను అభినందిస్తూ, చెట్లను వెంటనే తొలగించి రాకపోకలు పునరుద్ధరించడం వల్ల పెద్ద ప్రమాదాలు తప్పాయని పేర్కొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ చింతకుంట మల్లేశం సహకారాన్ని కూడా కొనియాడారు..."ప్రజల కోసం... ప్రతి క్షణం... మీతో మేముంటాం" అనే నినాదాన్ని వేములవాడ రూరల్ పోలీసులు మరోసారి కార్యరూపంలో చూపించారు.

## బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి బోగ శ్రావణిని కలిసిన తోట్లవాయి గ్రామస్తులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ తాట్లవాయి మరియు అలియా నాయక్ తండా గ్రామ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు ఆదివారం బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్. బోగ శ్రావణిప్రవీణ్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఎంపీ నిధుల ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయవలసిందిగా వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో తాట్లవాయి ఉప సర్పంచ్ నారాయణ, అలియా నాయక్ తండా ఉపసర్పంచ్ గణేష్,అంజిత్, జి.రెడ్డి,.గంగాధర్, రాజు సంతోష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## కల్తీపై కఠిన చర్యలు తీసుకుంటాం...

**- జిల్లాలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తాం...**

**- ఆహార భద్రత శిక్షణ, ధృవీకరణపై శిక్షణ...**

**- అంగన్‌వాడీలకు అవగాహనా కల్పించిన అధికారులు...**

కొత్తగూడెం, జూన్ 7 ప్రభాతవార్త:






జిల్లాలో ఆహారంలో కల్తీలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, క్రమం తప్పకుండా తమ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి కల్తీలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తున్నామని జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ అన్నారు. ఆహార భద్రతా కమిషనర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆహార భద్రతా విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఆహార భద్రత శిక్షణ, ధృవీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నుండి మొత్తం 300 మంది అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రెండు బ్యాచ్‌లలో పాల్గొన్నారు. దీనితో పాటుగా అంగన్‌వాడీల కోసం రిజిస్ట్రేషన్ మేళా కూడా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా డిఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ.. సురక్షి తమైన ఆహారం, సురక్షి తమైన ఆరోగ్యం ప్రధాన ఉద్దేశ్యంగా ఉండాలని అన్నారు. జిల్లాలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని, కల్తీపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతా అధికారి శరత్ తెలిపారు. ఏవైనా ఫిర్యాదుల కోసం కొత్తగూడెం, ఐడిఓసి, 1వ అంతస్తు, రూమ్ నెం. ఎఫ్3 లోని కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## చెట్లు నరికిన దోషులను కఠినంగా శిక్షించాలి..

**- తప్పును కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు ప్రచారం..**

**- అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేయాలి..**

**- గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు పిర్యాదు చేస్తా**

**- మాజీ సర్పంచ్ కుంజా నాగమణి**









ములకలపల్లి జూన్ 7 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన నీడనిచ్చే వృక్షాలను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ కుంజా నాగమణి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న చెట్లను నిర్లక్షి ణ్యంగా నరికివేసి, అనంతరం చెట్లు నరకలేదని పత్రికా ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఘటనపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చెట్లను నరికిన వారిని కఠినంగా శిక్షి ంచాలని కోరారు.అన్ని ఆధారాలతో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై తాము అభ్యంతరం వ్యక్తం చేయగా, తమపై దాడికి పాల్పడిన వారిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. గ్రామంలో విలువైన టేకు, వేప, కనుగ చెట్లను నరికిన వారిపై అటవీ శాఖ, పోలీసు శాఖ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి దోషులను శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై అటవీ శాఖ, పంచాయతీ, పోలీసు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు కుంజా నాగమణి తెలిపారు. అధికారులు ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని కోరారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాత వార్త :



అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తాం అని జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం పోచంపేట గ్రామంలో, లక్షీ ్మదేవి పల్లి గ్రామంలో 10 లక్షల చొప్పున మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల శాశనసభ్యులు సంజయ్ కుమార్ భూమి పూజ చేసారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కూమర్ మాట్లాడుతూగ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గ్రామాల్లో పల్లె దవాఖానాలు,మహిళా సమైక్య భవనాలు,కుల సంఘం భవనాలు జగిత్యాల నియోజకవర్గం లో అత్యధిక సీసీ రోడ్లు,డ్రైనేజీలు నిర్మించుకున్నాంమని అన్నారు ప్రభుత్వం తో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు పాత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సగం లో నిర్మాణాలు నిలిస్తే కూడా నిర్మాణం పూర్తి చేయటం కోసం నిధులు మంజూరు చేస్తాం అని అన్నారు.రాష్ట్రం లో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు పేదలకు ,ప్రభుత్వ పాఠశాల పిల్లలకు సన్న బియ్యం పంపిణీ తో నాణ్యమైన భోజనం ప్రభుత్వం అందిస్తున్నామని అన్నారు గ్రామాల్లో ప్లాస్టిక్ నివారణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాలు బాగా పడాలని రైతు బాగుండాలి అని ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నందువల్ల రైతులు సన్న వడ్ల సాగు చేపట్టాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో సర్పంచులు శేఖర్ జగదీష్ ఉప సర్పంచులు ఉపేందర్ సుజాత నరేష్ ప్రభాకర్ ఎంపీవో సలీం ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి పాక్స్ చైర్మన్ లు మల్లారెడ్డి నరసింహా రెడ్డిసర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సొల్లు సురేందర్ సర్పంచులు బాస మహేష్ రమేష్ రాధా రాజు శంకర్ రెడ్డి భాస్కర్ శేఖర్ గంగారెడ్డి శ్రీనివాస్ మండల నాయకులు కోల శ్రీనివాస్ రాజేందర్ రెడ్డి శేఖర్ గౌడ్ మర్రిపెల్లి రాజేశం లక్షీ ్మ రాజం రాజన్న మల్లేష్ తోట లక్ష్మణ్ నరేష్ రామన్న మల్లేష్ రమేష్ శంకర్ కొమురయ్యా మహిళలు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బీఎంఎస్ నూతన నాయకత్వం ఏకగ్రీవ ఎన్నిక

కొత్తగూడెం, జూన్ 7 ప్రభాతవార్త:






సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్‌బీఎంఎస్) మహాసభ ఆదివారం భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరై కార్మిక ఉద్యమం, సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, సంస్థాగత బలోపేతంపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రాష్ట్ర బీఎంఎస్ అధ్యక్షులు కలాల శ్రీనివాస్, ఏబికేఎంఎస్ ఉపాధ్యక్షురాలు వర్షా పుడితే, కార్యదర్శి పి. మాధవ నాయక్ లు పాల్గొన్నారు. మహాసభలో సంస్థ భవిష్యత్ కార్యాచరణ, కార్మికుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, సింగరేణి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రక్రియలో అప్పాని శ్రీనివాస్ ని యూనియన్ అధ్యక్షునిగా, వడ్డేపల్లి కుమారస్వామిని జనరల్ సెక్రటరీగా, టీఎస్ పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, జీవి. కృష్ణా రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, అజ్మీరా వెంకటేశ్వర్లు, కేంద్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సభలో పాల్గొన్న ప్రతినిధులు, కార్మికులు అభినందనలు తెలియజేసి, వారి నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షి ంచారు.

## దశాబ్దం దాటినా వీడని బంధం

లక్షీ ్మపూర్ జడ్పీహెచ్‌ఎస్ లో పూర్వ విద్యార్థుల సందడి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ఆదివారం గురుశిష్యుల అపురూప కలయికకు వేదికైంది. ఈ పాఠశాలలో 2009-2010 విద్యా సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు సుదీర్ఘ కాలం తర్వాత ఒకే తాటిపైకి వచ్చి,ఆత్మీయ సమ్మేళనం పేరిట ఘనంగా వేడుక నిర్వహించుకున్నారు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితాలతో బిజీగా ఉండే పూర్వ విద్యార్థులంతా దశాబ్ద కాలం పైగా దాటిన తర్వాత తమ పాత మిత్రులను,గురువులను కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి,సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులు సూరజ్, శివశంకర్,రవీందర్,నరసయ్య,జగన్,చంద్రశేఖర్ రవీంద్రనాథ్, లక్షీ ్మకాంతం శ్రీనివాస్ లను వేదికపై ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి,జ్ఞాపికలను బహూకరించి,తీపి పదార్థాలు తినిపించి తమ గురుభక్తిని చాటుకున్నారు.అంతకుముందు కీర్తిశేషులైన ఉపాధ్యాయులు శంకరయ్య,గోపాల్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ,వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గురువులు, పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు.తాము పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను,ఆనాటి అల్లరి పనులను, గురువుల శిక్షణను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.విద్యార్థులు క్రమశిక్షణతో,ఉన్నత లక్ష్యాలతో జీవితంలో మరింతగా స్థిరపడాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షి ంచారు.ఈ అపురూప వేడుకలో పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు, పాఠశాల పూర్వ,ప్రస్తుత సిబ్బంది,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి ఎదురు బోనాలు

ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు

దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :





గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మ తల్లి ఎదురు బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో, అన్ని కుల సంఘాల సహకారంతో గ్రామస్తులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల, డీజే పాటల నడుమ మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు. యువతీ యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేయగా, పోతరాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బైండ్ల పూజారుల ప్రత్యేక విన్యాసాల మధ్య భక్తులు పోచమ్మ ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకుంటూ మేకలను బలిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రికి తీర్థప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, కుల సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## అంత్యక్రియల కోసం శాశ్వత స్థలం

- ఫెన్సింగ్, బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

మధిర జూన్ 7 ప్రభాతవార్త :



హిందూ సాంప్రదాయాల కనుగుణంగా అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రత్యేక స్థలాన్ని కేటాయించడం జరిగిందని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత తెలిపారు. మధిర పట్టణంలో జూబ్లీహిల్స్ లో ఏర్పాటు చేసిన వైకుంఠధామం రీతిలో మధిరలో ఆధునిక సాంకేతిక ను జోడించడంతోపాటు ఆహ్లాదకరమైన పర్యావరణహితమైన వైకుంఠధామం నిర్మాణానికి డిప్యూటీ సీఎం నేతృత్వంలో కార్యచరణ అమలవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొన్ని సామాజిక వర్గాల నుండి వచ్చిన విన్నపాల మేరకు అంత్యక్రియలలో భాగంగా మృతదేహాలను పూడ్చివేసే ప్రక్రియ నిర్వహించుకునేందుకు వీలుగా ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికలో ఉత్తర భాగంలో స్థలాన్ని కేటాయించడం జరిగినట్లు ఆమె తెలిపారు. ఆదివారం కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇజ్రాయిల్ పాల్ తో పాటు అభివృద్ధి కమిటీ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి స్థలాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంత్యక్రియల కార్యక్రమాలు నిర్వహించేందుకు, ఆ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు, నీటి అవసరాల కోసం బోర్‌వెల్ తవ్వకం పనులు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. సమాధుల ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి స్థలాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మిర్యాల వెంకటరమణ గుప్తా, తన్నీరు రామకృష్ణ, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార్ కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 1996-97 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన మధుర సంఘటనలను పరస్పరం పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శాలువాలు కప్పి సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, వారి మార్గదర్శకత్వమే తమ జీవితాల్లో ఎదుగుదలకు కారణమైందని పేర్కొన్నారు. ఎంతో కాలం తర్వాత అందరూ ఒకేచోట కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని సందడి చేశారు.

# గాలివానకు ఇల్లు కూలి కుటుంబం నిరాశ్రయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వీచిన ఈదురుగాలులు, వర్షానికి గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ (పీడీ) గ్రామంలో ఓ ఇల్లు పూర్తిగా కూలిపోయింది. గ్రామానికి చెందిన కళ్ళెం రవికి చెందిన నివాస గృహం గాలివాన తీవ్రతకు దెబ్బతిని పూర్తిగా నేలమట్టమైంది. ఇంటి పైభాగంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు ఈదురుగాలులకు చెల్లాచెదురుగా ఎగిరిపడింది. అనంతరం కురిసిన వర్షంతో ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, ధాన్యం, దుస్తులు మరియు ఇతర సామాన్లు పూర్తిగా తడిసి నష్టపోయాయి. ఘటన సమయంలో కుటుంబ సభ్యులు సురక్షి తంగా బయటపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో బాధిత కుటుంబం ఆందోళనకు గురైంది. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## లారీ డ్రైవర్ ఆత్మహత్య

ఎర్రుపాలెం, జూన్ 7, ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండల కేంద్రంలో గణపతి వే బ్రిడ్జి సమీపంలో ఆదివారం ,ఉదయం సుమారు 06:00 గంటల సమయంలో, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన లారీ డ్రైవర్ కరణం భరత్ కుమార్ (52 సంవత్సరాలు) గారు, లారీ క్యాబిన్‌కు తాడు కట్టి ఉరివేసుకున్న స్థితిలో యర్రుపాలెం గ్రామంలోని గణపతి వెయ్‌బ్రిడ్జి వెనుక భాగంలో కనిపించారు. మృతుడు జమాయిల్ (యూకలిప్టస్) పొట్టు లోడింగ్ కోసం యర్రుపాలెంకు వచ్చారు. ఉదయం ఒక జేసీబీ డ్రైవర్ మృతదేహాన్ని గమనించి సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుని కుమారుడు కరణం షణ్ముఖ, తండ్రి స్వర్గీయ కరణం భరత్ కుమార్, వయస్సు 21 సంవత్సరాలు, విద్యార్థి, బ్రాహ్మణ కులస్థుడు, వై.వై. కాలనీ, జగ్గయ్యపేట గ్రామం మరియు మండలం, ఎన్టీఆర్ జిల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు యర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టారు. మృతికి గల ఖచ్చితమైన కారణాలను నిర్ధారించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. మృతుడు కరణం భరత్ కుమార్‌కు భార్య, ఒక కుమార్తె మరియు ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా, కుమారుడు కరణం షణ్ముఖ విద్యార్థిగా చదువుకుంటున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సమావేశం

ధర్మపురి, ప్రభాతవార్త

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ ఐ ఆర్ సదస్సుకు సంబంధించి ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి నిర్వహించనున్న ఎస్ ఐ ఆర్ సవరణ కార్యక్రమంలో ఓటు హక్కు ఉన్న వాళ్ళందరూ పాల్గొని, తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, పుదరి పవన్, కుమ్మరి తిరుపతి, మండలోజు సూరజ్, సంధవేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పూసల సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ దేవి శ్రీ గార్డెన్స్ లో జగిత్యాల జిల్లా పూసల సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పూసల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**- వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు చేయాలి**

**- గ్రామసభల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ**

**ఖమ్మం, జూన్ 07 ప్రభాతవార్త:**

ప్రస్తుతం వాతావరణ శాఖ అంచనాల ప్రకారం 2026 వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లావ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, ఉద్యానవన శాఖ, భూగర్భ జల వనరుల శాఖలు సంయుక్తంగా గ్రామాల్లో రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు.జూలై 15 వరకు వర్షాలు పడకపోతే సాగు చేయవలసిన పంటలు, జూలై 30 వరకు వర్షాలు ఆలస్యమైతే చేపట్టాల్సిన పంటల ప్రణాళిక, అలాగే ఆగస్టు 15 వరకు వర్షపాతం నమోదుకాకపోతే సాగు చేయాల్సిన పంటలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.వర్షాలు ఆలస్యమైన పరిస్థితుల్లో వరి సాగు చేసే రైతులు సంప్రదాయ నాటు విధానానికి బదులుగా వెదజల్లే పద్ధతిని అనుసరించాలని సూచించారు.స్వల్పకాలిక వరి రకాలైన బీపీటీ5204, ఆర్ఎన్ఆర్15048, డబ్ల్యూజీఎల్44, జేజీఎల్ 1978, ఎంటీయూ1010, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా వంటి రకాలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గిన పక్షంలో వాటి స్థానంలో పెసర, మినుము, బొబ్బర, కంది, వేరుశనగ వంటి పంటలను సాగు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన పెసర విత్తనాలను ఆత్మనిర్భరత మిషన్ పథకం క్రింద రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పత్తి సాగు చేసే రైతులు తొందరపడి విత్తనాలు వేయవద్దని, భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు వేయాలని సూచించారు. కనీసం 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే పత్తివిత్తనాలు వేయడం మంచిదని, జూలై 15 వరకు పత్తి సాగుకు అనుకూల సమయం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.




## ప్రీ ప్రైమరీ బోధనకు ఇన్‌స్ట్రక్టర్, ఆయాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, రఘునాథపాలెం ప్రభాతవార్త :**

మండలంలోని ఐదు పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు అనుమతులు వచ్చినట్లు ఎంఈవో బి . రాములు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఆయా పాఠశాలల్లో ఒక ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ , ఒక ఆయా పోస్టును తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. యూపీఎస్ చింతగుర్తి, యూపీఎస్ గణేశ్వరం, పిఎస్ చిమ్మపుడి, పిఎస్ మంచుకొండ , యూ పి ఎస్ రాంక్యాతండ పాఠశాలల్లో ప్రీప్రైమరీ బోధనకు ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఆపైన అర్హత ఉండాలని, ఆయా పోస్టుకు 7 తరగతి ఆపైన ఉండాలని తెలిపారు. ఎంపికైన వారికి ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత హాబిటేషన్, గ్రామం లేదా మండలానికి చెందిన వారై ఉండాలని, 18 నుంచి 44 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని మండల విద్యాధికారి వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ జూన్ 8 నుంచి 9 వరకు జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రఘునాథపాలెం మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పాల్వంచ,జూన్ 7,ప్రభాతవార్త :**

పాల్వంచ,ములకలపల్లి మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. పాల్వంచ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లలో అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో సోమవారం (జూన్ 8) ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు అధికారులు తెలిపారు.

# సమస్యలతో విద్యాసంస్థల ప్రారంభం

**- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి**

**- ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి**

**- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి**

**- సత్వరమే ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి**

**- కోలా నవీన్ కుమార్ అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం అధ్యక్షులు**

**ఖమ్మం,రఘునాథపాలెం ప్రభాతవార్త జూన్ 7:**

స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు కోలా నవీన్ కుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు విద్యారంగంలోని పూర్తి మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా తక్కువ సంఖ్యలో అధ్యాపకులతో విద్యా సంవత్సరాన్ని పున ప్రారంభిస్తున్న సమయంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ముందుగానే అడ్మిషన్ల



పేరుతోటి అధిక దోపిడి కి పాల్పడుతున్న తరుణంలో ప్రభుత్వం చిన్నచూపు చూడడం చాలా బాధాకరమని అన్నారు విద్యారంగంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీలు మూత్ర విసర్జన చేయడానికి పూర్తిస్థాయిలో టాయిలెట్స్ అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు మరియు తరగతి గదులు కూడా విద్యార్థులకు అనుగుణంగా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు ఒకవైపు ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా అడ్మిషన్ల పేరుతోటి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి పాఠశాలను చూస్తూ ఉండడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు గుర్తింపు లేని ప్రైవేట్ విద్యా సంస్థల్లోని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రైవేట్ కళాశాలల్లోని ఇంకా పూర్తిస్థాయిలోనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాలేదని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అనంతరం విద్య రంగ సమస్యల పరిష్కారానికి దిశగా పూర్తిస్థాయిలో భవిష్యత్తు కార్యాచరణ వెల్లడిస్తామని పేర్కొన్నారు త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రం రూపంలో సమస్యలను తెలియజేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కిరణ్ చాట్ల విజయ్ రాము ప్రశాంత్ శివ సేలం నరేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం దిశగా డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల సమస్య....

**- రైతులతో చర్చించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట, మున్సిపల్ అధికారులు...**

**సత్తుపల్లి జూన్ 7 ప్రభాత వార్త :**

సత్తుపల్లి పట్టణ శివారు జెవిఆర్ పార్క్ ఎదురుగాడబల్ బెడ్ రూమ్ లో నివాసముంటున్న 100 కుటుంబాల వారు దాదాపు మూడేళ్ల పైగా డ్రైనేజీ వ్యవస్థలేక వారు వాడుకున్న నీరు, వర్షపు నీరు బయటకు వెళ్ళటానికి వీలుపడక నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పేదవారికి ఇచ్చినారే తప్ప వారికి డ్రైనేజీ వ్యవస్థ సదుపాయంకల్పించకపోయేటప్పటికి వారి అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. తమ పడుతున్న బాధలను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష ల దృష్టికి డబుల్ బెడ్ రూమ్ వాసులు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు మున్సిపల్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాష, మున్సిపల్ కమిషనర్ కె నరసింహం దాదాపు 26 లక్షల రూపాయలతో సైడ్ డ్రైన్స్, నిర్మించారు. ఈ సైడ్ డ్రైన్ లో నీరు నిలువ ఉంటూ బయటికి వెళ్లే పరిస్థితి లేకుండా ఉన్నాయి.

**- రైతులతో చర్చించిన కాంగ్రెస్ నేతలు డాక్టర్ మట్ట....**

డబుల్ బెడ్ రూమ్ సమీపంలో వరి పొలాల్లో గతంలో 20 అడుగులు



వెడల్పుతో దారి ఉన్నట్లు రెవెన్యూ రికార్డు ప్రకారంగా ఆధారాలు చెబుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టాదయానంద్విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, రెవిన్యూ అధికారులు,ఇట్టి పొలాల్లోని రైతులతో గత రెండు రోజుల నుంచి ప్రదేశాన్ని పరిశీలించి చర్చిస్తున్నారు. రెవెన్యూ అధికారుల రికార్డుల ప్రకారం రైతులు సైతం సానుకూలంగా స్పందిస్తూ ఉన్నారు. మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన సైడ్ డ్రైన్స్ ద్వారా పొలాల మీదుగా దాదాపు 500 మీటర్లు రహదారి ఏర్పాటు చేస్తే తమ్మిలేరు కాలువలోకి ఈ నీరు వెళ్లే అవకాశం ఉంది. తద్వారా డబుల్ బెడ్ రూమ్ వాసుల సమస్యనెరవేరనుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, కొత్తూరు ప్రభాకర్ రావు, మిస్డ్ కాలేజ్, చలసాని సాంబశివరావు, కూసంపుడి శ్రీనివాసరావు,( సిరి జ్యువెలర్స్) కమిషనర్ కే నరసింహ, మున్సిపల్ ఏఈ సురేష్ లతో పాటు రైతులు పాల్గొన్నారు.

**- రోడ్ మార్కింగ్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు...**

ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్, ఆదేశాల మేరకు ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమలపాష , కమిషనర్ కే నరసింహం, పర్యవేక్షణలో మండల రెవెన్యూ సర్వేర్ తిరుపతిరావు తన సిబ్బంది తో గతంలో పొలాల్లో ఉన్న 20 అడుగుల వెడల్పు రోడ్డుకుమార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఎప్పటినుంచో డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్య ఈ రోడ్డునిర్మాణంతోనెరవేరనుంది.



# ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**- పనులన్నింటినీ నాణ్యతతో పూర్తి చేస్తాం**

**- మణుగూరు పట్టణంలో రూ. 86 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 07:





ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మంజూరైన పనులన్నింటినీ నాణ్యతా ప్రమాణాలతో, అత్యంత వేగవంతంగా పూర్తి చేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీప పరిధిలో రూ.86 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శేషగిరి నగర్‌లో రూ.47 లక్షలతో సైడ్ డ్రైన్, గాంధీ బొమ్మ సెంటర్‌లో రూ.39 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మణుగూరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో తలెత్తే మురుగునీటి సమస్యకు, నీటి నిల్వలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే ఈ సైడ్ డ్రెయిన్ల నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ సత్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివ సైదులు, దొబ్బల వెంకటప్పయ్య, రహీం పాషా, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, తాత ప్రసాద్, గణేష్ రెడ్డి, పాతూరు వెంకన్న, తూపుడి శ్రీను, డీవీ, జరుపుల జగన్, పురం రవి, చింతల కృష్ణ, కొర్లకుంట అప్పారావు, అబ్దుల్లా, ఆముదాల శ్యామల, వేముల స్వరూప, చల్ల మంగ, కుంచపు పద్మా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 11న మణుగూరులో వ్యకాస జిల్లా మహాసభలు

**- జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 07:



తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ జిల్లా మహాసభలు మణుగూరు పట్టణంలో ఈనెల 11న జరుగుతున్నాయని అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం స్థానిక శ్రామిక భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలకు మణుగూరు పట్టణం వేదిక కాబోతుందన్నారు. ఈనెల 11 న గురువారం కిన్నెర కళ్యాణ మండపంలో మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ బి వెంకట్ హాజరు కాబోతున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, మండల కన్వీనర్ కొడిశాల రాములు , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగమణి నైనారపు నాగేశ్వరరావు, గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు కోండ్రు గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 07:



మణుగూరు మండలంలో ప్రవేట్ చిట్స్ నిర్వాహకుల, అక్రమ వడ్డీ వ్యాపారుల దందా పెచ్చు మీరుతుందని వారిపై చర్యలు తీసుకోవాలని మణుగూరు రేణుక అక్షర మహిళా మండ సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం వారు స్థానిక మణుగూరు రేణుక అక్షర మహిళా మండ కార్యాలయం లో జరిగిన సమావేశంలో మాట్లాడు తూ కొందరు వ్యాపారులు చెక్కులు తీసుకుని అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి పీడించుకు తినడం వల్ల వ్యాపారులు, ఎందరో ఊర్లను వదిలి వెళ్ళిపోయరని అన్నారు. ఏజన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా చీటీలు, వడ్డీ వ్యాపారాలు దందా నడుపుతున్నారని అన్నారు . ఇలా వ్యాపారం చేసే అక్రమార్కులపై స్థానిక డిఎస్పీ, సిఐ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండీ షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, బడిశా పార్వతి, హేమలత, సౌజన్య డాకూరి పాల్గొన్నారు.

# వంద ట్రాక్టర్ల ఇసుక కుప్పలు సీజ్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము పోతిరెడ్డిప ల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లి కేశవేని వెంకటేష్, ఆషాఢపు వినయ్, జీల పరశురాములు జీ ల అనిల్, గెల్లు శంకర్ లకు చెందిన అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు. ఇదిలా ఉండగా మానేరు వాగు రోడ్డు వైపు అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక నిల్వలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఇసుకను అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.



# వ్యవసాయ బావిలో లభించిన ద్విచక్ర వాహనం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని అన్నారం గ్రామ శివారులో ఓ రైతుకు చెం దిన వ్యవసాయ బావిలో హీరో ఫ్యాషన్ ద్విచక్ర వాహనం బావిలో లభించింది. ఆదివారం గ్రామ స్తులు తెలిపిన వివరాల మేరకు అన్నారం గ్రామంలోని ఓ రైతు తన వ్యవసాయ బావిని పూడిక తీస్తుండగా జెసిపి బకెట్ కు ఏదో తగిలినట్టుగా అనిపించడంతో డ్రైవర్ దాన్ని బావిలో నుండి బయటకు తీయగా బైక్ అని తేలింది. వ్యవసాయ బావిలో ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు పడింద, లేక ఎవరైనా కావాలని బావిలో పడేసి వెళ్లారేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# అంగన్ వాడి కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలి

**- అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి రెడ్డి అరుణ**

అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 07;



రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా అంగన్వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ ఒక ప్రకటన లో తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆయాలు లేక టీచర్లమే ఆయాలుగా పనిచేస్తున్నామని, స్కూల్ కు వచ్చే పిల్లల బాగోగులు చూస్తున్నామని, పని భారంతో మానసికంగా ఒత్తిడికి గురవుతున్నామని వారు అన్నారు. గత 45 సంవత్సరముల నుండి 3 నుండి 6 సంవత్సరముల పిల్లల బాగోగులు చూస్తూ, వారికి ఆటపాటలతో పాటు అక్షరజ్ఞానం నేర్పుతున్నామని, కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ అని నర్సరీ, ఎల్ కెజి, యుకెజి స్కూల్స్ పెట్టటం సరికాదన్నారు. ఇప్పుడు ఉన్న అంగన్ వాడి కేంద్రాల్లో గత మూడు సంవత్సరముల నుండి ఆయాలు లేక టీచర్ పని, ఆయా పని టీచర్లే చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడంలో అంగన్వాడీలది కీలక పాత్ర అని, అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో భాగంగా వివిధ యాప్ లలో డేటా ఎంట్రీ, బిఎల్ ఓ గా విధులు, ఇతర శాఖల సర్వేలు అంగన్ వాడి లకు అప్పగించటం వల్ల పనిభారం తో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నామన్నారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా కనీస వేతనాలు కూడా వారికి దక్కట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే మెరుగైన వసతులు కల్పిస్తున్నాయని, నూతనంగా ఉపాధ్యాయులు ఆయాలను నియమించుటకు నోటిఫికేషన్లు జారీ చేసిందని, అంగన్వాడి సెంటర్లను చిన్నచూపు చూస్తున్నారని, తక్షణమే అంగన్వాడి సెంటర్లలో టీచర్లు, ఆయా లు లేని దగ్గర టీచర్లను, ఆయా లను నియమించాలని, అంగన్వాడి సెంటర్ల కు మౌలిక వసతులు కల్పించి వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అటవీసంపద దోచుకుంటే కఠిన చర్యలు

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత**

పినపాక, ప్రభాతవార్త, జూన్ 07:



అటవీ జంతువుల వేట, చెట్ల నరికివేత, అడవి సంపద దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని ఇ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత హెచ్చరించారు. ఇ బయ్యారంలో ఎక్స్ రోడ్ లో గల కార్యాలయం నుంచి ఆదివారం స్నేహలత మాట్లాడుతూ అటవీ జంతువులను వేటాడినా, చెట్లను అక్రమంగా నరికినా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ కోసం అడవి ప్రాంతాల్లో సోలార్ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కెమెరాల ఆధారంగా నిరంతర నిఘా కొనసాగుతోందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు అటవీ సంరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.

# తెలంగాణ చరిత్రను తెలంగాణ ప్రజలే నిర్మించేలా దొడ్డి కొమరయ్య సినిమా

**సినిమా నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారు దొంకెన రవీందర్**

**తొలి అమరుడి చిత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణలో వెల్లడి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ చరిత్రను తెలంగాణ ప్రజలే నిర్మించేలా దొడ్డి కొమరయ్య సినిమా రూపుదిద్దుకుంటోందని సినిమా నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారు దొంకెన రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర పెద్దపల్లి జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కళాకారుల ఆటపాటలతో ర్యాలీగా ముందుకు సాగి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ర్యాలీగా బయలుదేరి నందన గార్డెన్ కి చేరుకొని పెద్దపల్లి జిల్లా నుండి దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణంలోకి సహనిర్మాతలుగా వచ్చిన 26 మందికి ప్రశంస పత్రాన్ని అందించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం అవపు నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారు దొంకెన రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను తెలంగాణ ప్రజలే నిర్మించేలా



సేనాపతి 1000 మంది సహ నిర్మాతలతో దొడ్డి కొమరయ్య సినిమా తీయాలి అనుకున్న నిర్ణయం చాలా గొప్పది అని అన్నారు. జిల్లా చైర్మన్ బత్తుల శంకర్ మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావాలి అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎన్ సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా తీయడం తన అదృష్టంగా భావిస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో సినిమా సహనిర్మాతలు పొట్యాల మల్లేశం, ఆకుల స్వామి వివేక్ పటేల్, ఆరెల్లి మల్లేష్, కుమారస్వామి, నూనె రాజేశం, కటకం కమలాకర్ పటేల్, దుంప నరసయ్య, జనగామ రవి, రంగం దశరథం, దాసరి రామస్వామి, మొలుగు నరేష్, గాజుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ప్రమాదానికి గురైన యువతి కుటుంబానికి పెరిక సంఘం అండ

**బాధితురాలి తండ్రి లగిశెట్టి శ్రీనివాస్‌ను పరామర్శించిన**

**పెరిక సంఘం నాయకులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సిరికె క్వార్టర్స్, నస్పూర్ ప్రాంతానికి చెందిన యువతి కుటుంబానికి పెరిక సంఘం నాయకులు అండగా నిలిచారు. యువతి తండ్రి లగిశెట్టి శ్రీనివాస్ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దుండే మల్లేష్, మాజీ ఎంపీపీ కందుల పోశం, పెరిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, గుడిపేట పెరిక సంఘం అధ్యక్షుడు లగిశెట్టి కమలాకర్, తిప్పని రాజలింగు, ఎంబడి సమ్మయ్య,రవి,సతీష్ నల్లపు తిరుపతి తదితరులు బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించిన వివరాలను లగిశెట్టి శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో చికిత్స పొందుతున్న యువతి ఆరోగ్య పరిస్థితిపై అక్కడ ఉన్న వారితో ఫోన్ ద్వారా మాట్లాడి సమాచారం సేకరించారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, పెరిక సంఘం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని నాయకులు భరోసా కల్పించారు. ప్రమాదం కారణంగా చికిత్స ఖర్చులు భారీగా పెరిగి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, అవసరమైతే కుటుంబ సభ్యులు అమెరికాకు వెళ్లేందుకు కావాల్సిన సహకారం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. యువతి త్వరగా కోలుకుని క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ఆకాంక్షి ంచారు. ప్రమాద బాధిత కుటుంబానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని పెరిక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

# కుమ్మర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వినతి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

కుమ్మర కుల వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను కోరారు. ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్ రావు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కుమ్మర ఆత్మభవన్ ట్రస్ట్ భవన నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు కేటాయించాలని, కుమ్మర వృత్తి అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే చెరువులు, కుంటల నుంచి వృత్తి అవసరాల కోసం మట్టిని తీసుకునేందుకు సంబంధించిన జీవోను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏడాది నిర్వహించే లోయర్ ట్యాంక్‌బండ్ కనకాలకట్ట మైసమ్మ దేవాలయం బోనాల జాతర నిర్వహణకు సహకరించాలని, ఈ జాతరకు హాజరుకావాలని మంత్రిని ఆహ్వానించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా



స్పందిస్తుందని మంత్రి హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, అసోసియేట్ అధ్యక్షుడు కే. లక్ష్మీ నారాయణ, టి.కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామన్‌కోల్ వీరేశం, వృత్తి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుండాల గోవర్ధన్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కమ్మంపటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న సన్నిధిలో సందడి

ఓదెల ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది ఆదివారం జాతర దినం కావడంతో ఇతర రాష్ట్రాల నుండి అలాగే పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది వచ్చిన భక్తులు స్వామివారికి అభిషేకాలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి అని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో సదయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.






# బదిలీపై వెళ్తున్న ఎస్సై సనత్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:




జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ రెడ్డి ఇటీవల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జూలపల్లి మండలంలో విశిష్ట సేవలందించి ప్రజల మన్ననలు పొందిన మన జూలపల్లి ఎస్సై బదిలీ పై వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు.జూలపల్లి మండల నాయకులు ఎస్సై సనత్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోరేపు సంపత్,మల్లెత్తుల సంతోష్,దాడి కుమార్ యాదవ్,అమరగాని సాయి,నెరువట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి కుమారస్వామి

గోదావరిఖని ,ప్రభాతవార్త:







సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం భూపాలపల్లిలో నిర్వహించిన సంఘం రాష్ట్ర సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అఖిల భారత బొగ్గు గనుల విభాగం ఇన్‌చార్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లాల శ్రీనివాస్ వ్యవహరించారు. సమావేశంలో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీలో అధ్యక్షుడిగా అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి కుమారస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా యాదగిరి సత్తయ్య, కోశాధికారి గా సాయి వేణి సతీష్ ఎన్నికయ్యారు. ఇతర పదవులకు కూడా సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సంస్థ అభివృద్ధికి కూడా సహకరిస్తామని పేర్కొన్నారు.సమావేశంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులు, నాయకులకు రాష్ట్ర కమిటీ తరఫున నూతన ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా వాలీబాల్ విభాగం అధ్యక్షురాలిగా ఎర్రం అనిత



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎర్రం అనితను నియమించినట్లు అసోసియేషన్ నాయకులు శనివారం తెలిపారు. జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్, ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీనివాస్ వాసు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జువ్వల్లి తిరుమలరావు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళా వాలీబాల్ క్రీడాకారిణుల ప్రోత్సాహం, క్రీడాభివృద్ధికి ఎర్రం అనిత సేవలు ఉపయోగపడతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మహిళా వాలీబాల్ క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ క్రీడా రంగ అభివృద్ధికి కృషి చేస్తానని ఎర్రం అనిత పేర్కొన్నారు. మహిళలకు క్రీడల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## భీంపల్లి గ్రామీణ వైద్యుడు వడదెబ్బతో మృతి -

### కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

కమలాపూర్: ప్రభాత వార్త.

భీంపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు బండారి చంద్రమోళి (48) శుక్రవారం వడదెబ్బ బారిన పడి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఆయనను హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం చంద్రమోళి మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కైన ఆయన మరణంతో ఆ ఇల్లు శోకసంద్రంలో మునిగిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రమోళి దీర్ఘకాలంగా గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అందరి అభిమానం పొందారు. ఆయన మరణం పట్ల గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని, తగిన సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## కార్పొరేట్ సంస్థలకు కట్టుబడే విధానాలను వ్యతిరేకిద్దాం..

### రైతు సంఘం జిల్లా నాయకులు.

.జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

దేశ ఆహార భద్రతను పరిరక్షి ద్దాం ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు వ్యతిరేకిద్దాం నినాదిని కాపాడుదామని ఆదివారం కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్న ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్.సి.ఐ)ని బలహీనపరిచే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పించడంలో ఎఫ్.సి.ఐ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు రైతులకు, పేదలకు, దేశ ఆహార భద్రతకు తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పగించే విధానాలను ప్రజలు, రైతులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎఫ్.సి.ఐని పరిరక్షి ంచడం అత్యవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి, రైతులు మరియు సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని డిమాండ్ చేశారు



## ధాన కార్యదర్శి నీ .....

## సన్మానించిన విశ్వకర్మ సంఘం .

వీణ వంక,ప్రభాత వార్త:

వీణవంక మండలము కిష్టం పేట గ్రామానికి చెందిన వావిలీల సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందున ఆదివారం ఆయనను ఆయన స్వగృహంలో విశ్వ కర్మ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు ఉదారపు నరసింహ చారి,మండల సంఘం అధ్యక్షుడు శ్రీరామోజు రాముర్తి తో పాటు మండల నేతలు శాలువాతో ఘనంగా సన్మానించారు.



## పాఠశాలల కుదింపుపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుంచి 4 వేలకు కుదిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని డీటీఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ వల్లాల ఈశ్వర్ రెడ్డి ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఒక్క పాఠశాలను కూడా మూసివేయనని, బడ్జెట్ లో విద్యారంగానికి 15!! నిధులు కేటాయిస్తామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రైవేటు విద్యారంగాన్ని, ఫీజులను నియంత్రిస్తామని, ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఈ తిరోగమన విధానాన్ని ప్రకటించడం సరికాదన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలను సమగ్రంగా అధ్యయనం చేయకుండా, ఇలా పాఠశాలలను మూసి వేసుకుంటూ వెళ్తే త్వరలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా కనుమరుగై, విద్యారంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. దీని ద్వారా పేద విద్యార్థులకు విద్య అంద కుండా పోయే అవకాశం ఉందన్నారు. ఈ చర్య ద్వారా సామాజిక, ఆర్థిక సమానతలు మరింత పెరిగిపోతాయి అన్నారు. ఈ కుదింపు ప్రక్రియ అంతా ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా చేపట్టే విధానాలే అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, విద్యారంగ సమస్యలు పరిష్కరించి, ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి, సరైన పర్యవేక్షణ, సరైన మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఈశ్వర్ రెడ్డి కోరారు. లేనిచో పాఠశాలల రేషనలైజేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల కుదింపుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



## యువత క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలి......

### చెడలవాట్లకు దూరంగా ఉండాలి....ఎస్సై.

వీణవంక, ప్రభాత వార్త:

యువత చెడలవాట్లకు దూరంగా ఉండి,క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలనీ స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు. వీణవంక మండల కేంద్రంలో గత 20 రోజుల నుండి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఈ పోటీల్లో 25 జట్లు పాల్గొనగా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామ టీం విజేతగా నిలువగా,వీణవంక బృందం రన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా బహుమతుల ప్రధానానికి ఎస్సై, కమర్షియల్ టాక్స్ అధికారి ఒరం విజయకుమార్,మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్ లు హాజరై ప్రైజ్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలు, బెట్టింగ్,సెల్ ఫోన్ లకు అలవా టు పడకుండా,ఏదో క్రీడను ఎన్నుకొని అందులో వారి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి గ్రామ ఖ్యాతి నిలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భానుచందర్,వార్డు సభ్యులు భోగం అనిల్,నీల శ్రీకాంత్ తో పాటు క్రీడా కారులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.







## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా దారా

దమ్మపేట, రూరల్ జూన్ 7 ప్రభాత వార్త :

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త దారా మల్లికార్జున రావు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా దారా మల్లికార్జునరావు ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమం, యువతకు మార్గనిర్దేశం చేయడంలో చేస్తు న్న సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినట్లు మహాసభ నాయకులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టిన దారా ఆర్యవైశ్యుల ఐక్యత, విద్యా అభివృద్ధి, వ్యాపార ప్రోత్సాహం, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన దారా మల్లికార్జున రావుకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి రామభద్రరావు, దారా యుగంధర్, దారా ప్రసాద్, అత్తులూరి సతీష్, పైడి వెంకటేశ్వర్లు, మాడా లక్ష్మీ నారాయణ, రవి, ప్రదీప్, జగదీష్, సురేష్ అభినందనలు తెలిపారు.

## ఆర్మీ ఉద్యోగాలకు సాన్వి డిఫెన్స్ విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని రేకుర్తి సాన్వి డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ సన్మానించారు..ఈ సందర్భంగా మునిందర్ మాట్లాడుతూ గత ఫిబ్రవరి లో వరంగల్ లో జరిగిన ఆర్మీ ఓపెన్ ర్యాలీలో పాల్గొని మే31న ప్రకటించిన ఫలితాల్లో సాన్వి డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల నుండి ఆర్మీ వివిధ ట్రేడ్ లలో మొత్తం 56మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారని తెలియజేసారు.కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఇంటర్మీడియట్లో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు, ఎంసెట్, ఐఐటి పోటీ పరీక్షల్లోకూడా మంచి ర్యాంక్ లు సాధించారని తెలిపారు. పెద్ద మొత్తంలో డిఫెన్స్ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు.. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు..

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### ఛలో హైదరాబాద్ కు కాంట్రాక్టర్ల పిలుపు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ కాంట్రాక్టర్లు ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు హైదరాబాద్లో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కరీం నగర్లో సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతో దన్నారు.దీంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పనులు పూర్తి చేసి ఏళ్ల గడుస్తున్నా బిల్లులు రాకపోవడంతో కుటుంబాలు సంక్షోభంలో ఉన్నాయని పేర్కొన్నారు.ముందు వచ్చిన బిల్లులకు ముందు చెల్లింపులు జరపాలన్న నిబంధనను ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. ఎటువంటి సిఫార్సులు, వివక్ష లేకుండా సీనియారిటీ ప్రాతిపదికన బిల్లులు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉపసంఘానికి పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వేముల సత్యమూర్తి, సుగుణాకర్ రావు, కటుకూరి దేవేందర్ రెడ్డి,బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇరవై ఏళ్ల నాటి బాల్య స్నేహితులు కలుసుకున్నారు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వామోదిత డార్విన్ హై స్కూల్లో 2005 06 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. రోజంతా సాంస్కృతిక కార్యక్రమాలతో గడిపి సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సమ్మిరెడ్డి, ప్రిన్సిపాల్ దమయంతి దంపతులను ఘనంగా సత్కరించారు. వారితోపాటు తమకు విద్య నేర్పిన గురువులు అందరికి కూడా సన్మానం చేశారు. ఇరవై ఏళ్ల తరువాత బాల్య స్నేహితులం అందరం ఒకచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు.

## గుట్ట మట్టి అమ్మకాలను అడ్డుకున్న గ్రామస్థులు

*కారేపల్లి.. జూన్ 7 ప్రభాత వార్త*

గోదాం నిర్మాణం కోసం గుట్ట మట్టిని త్రవ్వి సంబంధిత కాంట్రాక్టర్ అమ్ముకుంటున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు ఆదివారం జెసిబి మిషన్లను అడ్డుకున్నారు వివరాల్లోకెళ్తే.సింగరేణి మండల గుట్టకింద గుంపు గ్రామ



పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్ట వద్ద గోదాం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చే శంకుస్థాపన చేశారు అయితే గోదాం పేరుతో గుట్టను త్రవ్వి మట్టి నీ అమ్ముకుంటున్నారని ఉన్నారని గ్రామస్తులు జరుపుతున్నారు.ప్రకృతిని పరవసింపజేసె గంగాదేవి గుట్టను నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని గ్రామస్థులు కన్నెర్ర చేశారు.అక్రమ మట్టి తోలకం ఆపకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అవుతామని గ్రామస్థులు అంటున్నారు.అధికారులు జోక్యం చేసుకొని మట్టి దందా ఆపాలి అని కోరారు.ఎటువంటి అనుమతులు లేకుండా పట్టపగలు గుట్టను త్రవ్వి సదరు కాంట్రాక్టర్ మట్టిని అమ్ముకుంటుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటి కైన మట్టి దందా ఆపకపోతే తహసిల్దార్ ఆఫీస్ ముందు బైఠాయించి ఉద్యమం చేస్తామని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుట్టకింద గుంపు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్ష పదవి రేసులో షేక్ చాంద్ పాషా

*ఏన్కూరు, జూన్. 07, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా,వైరా నియోజకవర్గం,ఏన్కూరు మండలానికి చెందిన షేక్ చాంద్ పాషా.. బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది.బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి పార్టీలో అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని అన్ని పనుల్లో తానే ముందు ఉండి నడిపించేవారు.వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ గెలుపులో..తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన లావుడ్య రాములు నాయక్ గెలుపులో షేక్ చాంద్ పాషా కీలక పాత్ర పోషించారని ఆయన అనుచరులు పేర్కొన్నారు.ఏన్కూరు మండల బీఆర్ఎస్ పార్టీ మైనార్టీఅ ధ్యక్షుడిగా మొదలు పెట్టిన ఆయన ప్రయాణం..పార్టీ అధికారంలో ఉన్న..అధికారం లేకపోయినా ఏనాడూ పార్టీని విడిచిపెట్టలేదు.ప్రస్తుత వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు..బానోత్ మంజులతో మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన షేక్ చాంద్ పాషాకు జిల్లా అధ్యక్ష పదవి దక్కి తే మైనార్టీ వర్గాల్లో మరింత విశ్వాసం పెరిగి..పార్టీ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.




## నంద్రు గురమ్మ మృతదేహానికి నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి

*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మృతి చెందిన నంద్రు గురమ్మ మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.గురమ్మ మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు,యూత్ కాంగ్రెస్ నాయకులు దేవండ్ల రామకృష్ణ, వరికొల్లు సైదు లు,గుండ్ల ఆనందరావు,జాస్తిపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

*వైరా రూరల్ జూన్ 7 (ప్రభాతవార్త)*

ఆదివారం గొల్లపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎస్ ఆర్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ సర్వేవర్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ గడ్డం రాంబాబు పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచంలోనే మానవాళిని క్యాన్సర్ అనే మహమ్మారి పట్టిపీడిస్తోంది అన్నారు. ప్రతి ఒక్కరు వారి యొక్క రోజువారి పనులు లో భాగంగా క్యాన్సర్ నివారణ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈరోజు జాతీయ క్యాన్సర్ సర్వేవర్స్ డే



పురస్కారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మనం ఆహారం పట్ల జాగ్రత్త తీసుకోకపోతే ప్రతి కుటుంబంలో కూడా క్యాన్సర్ కేసులు పెరిగే అవకాశం ఉంది. కావున ప్రతి ఒక్కరు కూడా వారు ఏమి తింటున్నారు అనేదానిపైన అవగాహన కలిగి ఉండాలి. తద్వారా శరీరము అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. క్యాన్సర్ ను జయించిన వాళ్లను ఆదరించాలని కోరారు.వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ తో పోరాడి జయించిన వారి యొక్క అనుభవాలను స్వయంగా వారి ద్వారానే తెలియజేయడం జరిగింది. వారిని ప్రోత్సహించి కావాల్సిన ధైర్యాన్ని నించటం కూడా జరిగింది.ఈ కార్యక్రమంలో సీబీఐ ఆర్ సి టి సీనియర్ ఫ్యాకల్టీ షేక్ వహీద్ పషా పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు మనం వాడే వస్తువులు తినే ఆహారం ద్వారానే క్యాన్సర్ విజృంభిస్తుంది.కావున ప్రతి ఒక్కరం కనీస స్పృహ కలిగి ఉండాలి తద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ ఆర్ డి ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రతాప్ మరియు గ్రామంలోని ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం బహుమతి

*వైరా టౌన్ జూన్ 7 (ప్రభాతవార్త)*

వైరా కమ్మ జన సేవాసమితి వారి ఆధ్వర్యంలో వైరా ,తల్లాడ, కొణిజెర్ల మండలాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మార్చి 2026 లో వ్రాసిన 10వ తరగతి పరీక్షలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 5000/ రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందచేసారు. ఈ కార్యక్రమానికి వైరా కమ్మజన సేవా సమితి అధ్యక్షులు కట్టా కృష్ణార్జున రావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, విద్యార్థులలో స్ఫూర్తి నింపే విధంగా లక్ష్య నిర్దేశం చేసారు. విశిష్ట అతిథిగా వైరా మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కాపా చంద్రకళ ,మాజీ లైన్స్ క్లబ్ గవర్నర్ కాపా మురళీకృష్ణ హాజరైనారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాది కారి చావా శ్రీనివాసరావు, శ్రీ బిక్కసాని దామోదర్ రావు,ఖమ్మం కమ్మ సంఘం సభ్యులు, పోతినేని భూమేష్ ,దొండపాటి రమేష్, మందడపు మధుసూదన్ రావు,రామనేని రామస్వామి, కమ్మ జన సేవా సమితి ప్రధాన కార్యదర్శి చింతనిప్పు రాంబాబు,ఉపాధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, అడపా రామకోటయ్య, జాయింట్ సెక్రటరీ సూర్యదేవర శ్రీధర్, కోశాధికారి ఏనుగు హనుమంతరావు, సభ్యులు బండి కృష్ణ ప్రసాద్ ,శ్రీరామనేని భాస్కర్, పాలేటి నరసింహారావు ,కాపా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.






## ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### ఎంఈఓ జి.వెంకట్

*కామేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణ కొరకు ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్ ఆదివారం తెలిపారు.ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ కు అర్హతలుఇంటర్మీడియట్ ఉత్తీర్ణత,ప్రాథమిక విద్య లేదా బాల్య విద్యలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులు పాఠశాల విధానాలకు అనుగుణంగా సేవలందించాలని కోరారు.ఆయా అర్హతలు కనీసం 7వ,తరగతి ఉత్తీర్ణత అన్నారు.గౌరవ వేతనం ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ కు నెలకు రూ.8,000, ప్రీప్రైమ రీ ఆయా కు నెలకు రూ.6,000 అని తెలిపారు.ఇన్స్ట్రక్టర్,ఆయా ఎంపికలో ప్రాధాన్యత వివరాలు తెలిపారు.అదే నివాస ప్రాంతం,అదే గ్రామ పంచాయతీ,అదే మండలం అని,వయోప రిమితి:18 నుండి 44 సంవత్సరాలని తెలిపారు.వయో సడలింపు: ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు - 5 సంవత్సరాలని,మాజీ సైనికులకు - 3 సంవత్సరాలు,దివ్యాంగులకు - 10 సంవత్సరాలు ఉం టుందన్నారు.మండలం లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహించబడే పాఠశాలలుపొన్నేకల్,గోవింద్రాల బంజర, గరిడేపల్లి, కొత్త లింగాల, ముచ్చర్ల,మద్దులపల్లి అని తెలిపారు.శనివారం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని,ఈనెల 8 దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు అని తెలిపారు.9న దరఖాస్తుల పరిశీలన,10న మండల స్థాయి ఎంపిక కమిటీ పరిశీలన ఉంటుందన్నారు.11న ఎంపిక జాబితాను వెల్లడించడం జరుగు తుందన్నారు.ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు.మండల స్థాయి అధికారులు తాసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ మండల అధికారుల కమిటీ ద్వారా నియామకాలు జరుగుతాయి అన్నారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కామేపల్లి ఎంఆర్సి కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఎంఈఓ వెంకట్ తెలిపారు.



## తాత్కాలిక ప్రాతిపదికన ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

*కారేపల్లి జూన్ 7 ప్రభాతవార్త*

సింగరేణి మండలం ప్రభుత్వ పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తులు చేసుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ తెలిపారు. మండల పరిధిలోని టేకులగూడెం విశ్వనాథపల్లి పేరుపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేయువలసి ఉంటుందన్నారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందనివిద్యార్హతలుప్రీ ప్రైమరి ఇన్స్ట్రక్టర్ ఇంటర్మీడియట్ (10+2) ఉత్తీర్ణత.. ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్ సంబంధిత శిక్షణ/కోర్సు పూర్తి చేసి ఉండాలి. అన్నారు. అభ్యర్థులకనీస వయస్సు: 18 సంవత్సరాలుగరిష్ట వయస్సు: 44 సంవత్సరాలు ఉండవచ్చు అన్నారుగౌరవ వేతనంప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్: 8,000/ప్రీప్రైమరీ ఆయా పోస్ట్ 7 వ తరగతి విద్యార్హత గౌరవ వేతనం 6000 ఉంటుందన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం మెరిట్ ప్రకారం జరుగుతుందని తెలిపారు. వీటికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ జూన్ 8, 9 ధవ తేదీలతో తో ముగుస్తుందన్నారు. మండల స్థాయి మెరిట్ జాబితా ఈనెల 10వ తేదీన ప్రకటించబడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆమోదం 11వ తేదీన జరుగుతుందని ఎంపికైన అభ్యర్థుల జాబితా జూన్ 11వ తేదీన డి ఈ ఓ కార్యాలయంలో ప్రకటించబడుతుందని తెలిపారు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.



# వేంసూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో దరఖాస్తుల ఆహ్వానం...

**వేంసూర్,జూన్ 7,ప్రభాతవార్త:** వేంసూరు మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలుర వసతి గృహంలో 2026-27 విద్యా సంవత్సరానికి 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రవేశాలు ప్రారంభమైనట్లు వసతి గృహ సంక్షేమ అధికారి డా. తిమ్మిడి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.వసతి గృహంలో ఎస్సీ విద్యార్థులకు ప్రాధాన్యతతో పాటు,ఖాళీలను బట్టి బీసీ,ఎస్టీ,ఓసీ విద్యార్థులకు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రవేశాలు కల్పించబడతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత వసతి,సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం,నోటు పుస్తకాలు, దుస్తులు, బెడ్,పరుపు,స్కూల్ బ్యాగ్, చెప్పులు, బూట్లు,వైద్య సేవలు,స్టడీ అవర్స్ తదితర ప్రభుత్వ సౌకర్యాలు అందించబడతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, కులం,ఆదాయ ధృవపత్రాలు,4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో వసతి గృహాన్ని సంప్రదించి ప్రవేశం పొందవచ్చని డా.తిమ్మిడి నాగరాజు తెలిపారు.



# బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల విక్రయంపై అనుమానాలు...

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు రామలింగేశ్వరరావు, పుల్లారావు**

**సత్తుపల్లి జూన్ 7 ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం బుగ్గపాడులో ఏర్పాటు చేసిన మెగా ఫుడ్ పార్క్‌లో సుమారు 85 ఎకరాల భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు విక్రయించారనే వార్తలు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తున్నాయ ని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే పూర్తి వివరాలను ప్రజల ముందుంచాల నీ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు నంబూరు రామలింగేశ్వర రావు, డాక్టర్ వాకధాని పుల్లారావు యాదవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మెగా ఫుడ్ పార్క్ కేంద్ర ప్రభుత్వ సహకారం, నాబార్డ్ ఆర్థిక భాగస్వామ్యం రాష్ట్ర ప్రభుత్వ వాటాతో ఏర్పాటు చేయబడిన ప్రాజెక్ట్, ఈ నేపథ్యంలో ప్రజల తరఫున కింది ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని వారు ఆదివారం పత్రికలకు వివరించారు.బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌లో 85 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు విక్రయించారా, అయితే ఆ సంస్థ పేరు ఏమిటిఆ భూమిని విక్రయించడానికి లేదా కేటాయించడానికి రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టి జి ఐ ఐ సి) కు చట్టబద్ధమైన అధికారం ఉందా,ఈ నిర్ణయానికి రాష్ట్ర మంత్రివర్గం (క్యాబినెట్) ఆమోదం తీసుకున్నారా, తీసుకుని ఉంటే సంబంధిత నిర్ణయం జీవోలను బహిర్గతం చేయాలనీవారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం, నాబార్డ్ నిధులతో అభివృద్ధి చేసిన ప్రాజెక్ట్ భూములను బదిలీ చేయడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా,ఎకరాకు ఎంత ధర నిర్ణయించారు, మార్కెట్ విలువ ఆధారంగా విక్రయించారా,లేక ప్రత్యేక రాయితీలు కల్పించారా,ఇప్పటివరకు ఫుడ్ పార్క్‌లో ఎన్ని పరిశ్రమలు స్థాపించబడ్డాయి, ఎన్ని ఉద్యోగాలు కల్పించబడ్డాయిఅసలు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల కోసం ఏర్పాటు చేసిన పార్క్ లక్ష్యాలను మార్చే విధంగా భూములను విక్రయిస్తున్నారాప్రజా ధనంతో, రైతుల భూములతో ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలనే తదితర తీర్మానాలను ప్రజల ముందు ఉంచాలని రామలింగేశ్వర రావు, పుల్లారావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.




# కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారం, మజ్జిగ పంపిణీ

**పెనుబల్లి, జూన్ 07, ప్రభాతవార్త:** మజ్జిగ కేంద్రం ముగింపు సందర్భంగా మండల కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో వి ఎం బంజర్ బస్టాండ్ లో భారీ ఎత్తున అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడంతో ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు అల్పాహారం మధ్యకు తీసుకునేందుకు బారులు తీరారు. వి ఎం బంజర సర్పంఛ్ భూక్య ప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లూరు రవి, సేవా సమితి నాయకులు గోగినేని రమేష్, పొన్నగంటి వినాయక ప్రసాద్, ముత్తుమ్ సత్యనారాయణ, చింత నిప్పు సత్యనారాయణ, వివి రామారావు, చింత నిప్పు శ్రీనివాసరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, దీవెల మంగపతిరావు, కోమటి ప్రసాద్, మోరంపూడి బాబురావు, చీకటి రామారావు, గోగినేని రంగారావు, ధూళిపాళ్ల సురేష్, తాళ్లూరు సురేష్, కారుమంచి ఆనంద్, కోగంటి సతీష్, కనగాల సురేష్ బాబు, సుంకర సత్యనారాయణ ఈటీవీ రమేష్, పోట్రు వెంకటేశ్వరరావు, వాకలపూడి శ్రీరామమూర్తి సేవా సమితి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం (40వ) అల్పాహారం మరియు మజ్జిగ వితరణ కార్యక్రమంలో



పొన్నగంటి ఇందిర, గోగినేని పద్మావతి, పోట్రు శర్మిష్ట ,నల్లమోతు సునీల సురేష్, కోగంటి సుజాత, గోగినేని రాధాకృష్ణ, తాళ్లూరి కృష్ణకుమారి, పొన్నగంటి రేణుక, కారుమంచి కవిత, కన్నెగంటి మాధవి, ఏటుకూరి పద్మావతి, గోగినేని పద్మావతి, ముత్తుం లక్ష్మీ ్మ, చలసాని ఝాన్సీ, కొమ్మినేని కిరణ్మయి, గ్రామ మహిళా మణులు పాల్గొన్నారు.

# మా డిమాండ్లు పరిష్కరించాలి

**జంతర్ మంతర్ లో మా గళం వినిపించాం**

**జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**మా 11 డిమాండ్ల సాధనే లక్ష ్యమని, మా పోరాటం ఆగదని ఢిల్లీ ర్యాలీలో జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ అన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన నాల్గవ తరగతి ఉద్యోగుల గ్రాండ్ ప్రొటెస్ట్ ర్యాలీ చారిత్రాత్మకమని, 11 డిమాండ్ల సాధనలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అరుణ స్పష్టం చేశారు.ఢిల్లీలో ర్యాలీ అనంతరం అరుణ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. "దేశవ్యాప్తంగా వేలాది మంది ఖిడిఖిగ్రూప్ ఉద్యోగులు జంతర్ మంతర్‌ను హోరెత్తించి,మా ఆవేదనను కేంద్రానికి వినిపించామన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 11 అంశాలపై ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమం ఆగదని ఆమె పేర్కొన్నారు."మే 22న బ్లాక్ బ్యాడ్జ్ నిరసనతో మొదలైన మా పోరాటం, ఆదివారం ఢిల్లీలో భారీ ర్యాలీతో మరింత ఉధృతమైందన్నారు. అసోసియేషన్ కేంద్ర సంఘం




అధ్యక్షులు లూనావత్ దాస్య, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్ నాయకత్వంలో ఐక్యంగా పోరాడుతున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుంచి తరలివచ్చిన ఉద్యోగులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. "ఇది మాత్రమేనని, డిమాండ్లు నెరవేరే వరకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అరుణ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు లూనావత్ దాస్య, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, సిటీ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, కార్యదర్శి అతిక్ పాషా,జగిత్యాల జిల్లా నుండి భాగ్య, తదితరులు పాల్గొన్నారు.




# బదిలీపై వెళ్లిన గ్రామ కార్యదర్శికి ఘన సన్మానం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** గొల్లపల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన గ్రామ కార్యదర్శి శ్రీవాణికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి విశేష సేవలు అందించి బదిలీ కావడంతో గ్రామ సర్పంచ్ రాజం పోచవ్వ ఆధ్వర్యంలో శ్రీవాణిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజం పోచవ్వ మాట్లాడుతూ, శ్రీవాణి గత ఏడు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. కరోనా సమయంలో గ్రామంలో వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకున్న చర్యలు, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం, ఆత్మకూర్ గ్రామాన్ని మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయడం ఆమె సేవల్లో ముఖ్యమైనవని



ప్రశంసించారు.కార్యదర్శి శ్రీవాణి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఇన్నాళ్లు సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుచ్చవ్వ లింగయ్య, వార్డు సభ్యులు మానాల ప్రసాద్, ఇంజపూరి మహేష్, వరద సుస్మిత మహేష్, ఆశా వర్కర్లు సుధా, జమున, అంగన్వాడీ టీచర్ సుశీల, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, ఉపాధి మేట్స్, గ్రామ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్మీకి ఎంపికైన యువకుడికి సన్మానం

**ధర్మపురి,ప్రభాతవార్త:** ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన గుల్లకోట ప్రణీత్ ఆర్మీకి ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి సదరు యువకుడిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులు కష్టపడి చదివి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఆర్మీకి ఎంపికైన ప్రణీత్ దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దీపిక, గ్రామానికి చెందిన నాయకులు బడ్డేటి శంకర్,రాజన్న,సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ



**- స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు ముగియనుండటంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. వాటర్ షవర్ల కింద పుణ్య స్నానాలు చేసి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# తెలుగే ఒక వెలుగు కొత్తపల్లి కృష్ణారావు కవితకు ప్రపంచ తెలుగు సాహిత్య సభలలో ఘన సన్మానం

## ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేత

కామేపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):
చైతన్య సారస్వత పరిషత్,శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సి టీ ప్రాంగణం రాజమహేంద్ర వారంలో చైతన్య కె. వి.



వి.సత్యనారాయణ రాజు శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ సంయుక్త నిర్వహణలో 7వ, ప్రపంచ తెలుగు సాహిత్య సభలు విజయ వంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా... ఖమ్మం పట్టణానికి చెందిన కవి కొత్తపల్లి కృష్ణారావు కు " తెలుగే ఒక వెలుగు"; అ న్న కవితకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్, కవి సార్వభౌమ శ్రీనాథుని వారసుడు డాక్టర్ కావూరి శ్రీనివాస్, జి.ఈశ్వరి భూష ణం, సాధే బాల చందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక, శాలువాతో ఘన సన్మానం అందుకున్నారు. ఈ సన్మానం అందుకున్న కృష్ణారావును లెనిన్ శ్రీనివాస్, రాణా ప్రతాప్, బుక్కా సత్యనా రాయణ, గాజుల భారతి తదితర కవులు అభినందించారు.

# పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగింపు

## కామేపల్లి ఎంఈఓ జి.వెంకట్

కామేపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):
ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులను పొడిగించిందని కామేపల్లి ఎంఈఓ గుగులోత్ వెంకట్ ఆదివారం తెలిపారు. ఈ నెల 12న పాఠశాలలు తిరిగి ప్రారంభం కావాల్సి ఉండగా, 15వ,తేదీకి వాయి దా వేసిందని తెలిపారు. 13న రెండో శని వారం, 14న ఆదివారం కావడంతో ఈ ని ర్ణయం తీసుకుందని ఈ రెండో శనివారానికి బదులు జులై 11న (రెండో శనివారం) పని దినంగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులు పొడిగింపు విషయంను ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు గమనించాలని ఆయన కోరారు.

# మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎస్కే గౌసుద్దీన్

కారేపల్లి జూన్ 7 (ప్రభాతవార్త)
వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలానికి చెందిన ఎస్కే గౌసుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ అధినేత కెసిఆర్ కేటీ రామారావు టి హరీష్ రావు లతో సత్సంబంధాలు ఉండటంతో పాటు టిఆర్ఎస్ చేపట్టిన పలు ఉద్యమ కార్యక్రమాల్లో పార్టీ కార్యకలాపాలు చేపట్టిన గౌసుద్దీన్ అనుచరులు తమ నేతకే జిల్లా మైనారిటీ అధ్యక్ష పదవి లభిస్తుందని ఆశాభావం లో ఉన్నారు. అలాగే వైరా ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గౌసుద్దీన్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉండటం ఎంతో మేలు చేకూరనున్నది వైరా ప్రాంతానికి చెందిన మదన్‌లాల్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని అభిమానులు చెబుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గౌసుద్దీన్‌ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా నియమించాలని ఆయన అభిమానులు, మద్దతుదారులు పార్టీ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడికి ఈ పదవి ఇవ్వడం ద్వారా మైనార్టీ వర్గాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు.. స్వర్ణ సుబ్బారావుకు మాతృ వియోగం

## పలు పార్టీల నాయకులు ఘన నివాళి..

కొణిజర్ల జూన్ 7 (ప్రభాత వార్త) :
ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు మాతృమూర్తి స్వర్ణ నరసమ్మ( 85), ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు చనిపోయారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన ఆమెకు భర్త నారాయణ, ముగ్గురు కుమారులు స్వర్ణ సుబ్బారావు



వెంకటేశ్వర్లు స్వర్ణ శ్రీనివాస రావు. కొన్నేళ్ల క్రితం చిన్న కుమారుడు శ్రీనివాస రావు అనారోగ్యంతో మృతి చెందగా గత మూడున్నర సంవత్సరాల క్రితం భర్త స్వర్ణ నారాయణ (88) అనారోగ్యంతో మృతి చెందారు. స్వర్ణ నారాయణ తన యుక్త వయసులో సన్న కారు రైతుగా జీవనం కొనసాగించే రోజుల్లో రజాకార్లకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మల్లెల వెంకటేశ్వర్లు నేతృత్వంలో నడుస్తున్న దళానికి నారాయణ తన పొలాలలో ఆశ్రయం ఇచ్చి తన ఇంటి నుంచి రహస్యంగా భోజనాలు సమకూర్చేవారు. భర్త ప్రేరణతో స్వర్ణ నరసమ్మ తన ఇంట్లో ఆశ్రయం పొందిన సభ్యుల పట్ల ఎంతో సానుభూతి తో వ్యవహరించేవారు. స్వతహాగా ధైర్యవంతురాలైన నరసమ్మ అజ్ఞాత దళ సభ్యులకు ఆశ్రయం ఇచ్చిన సందర్భాలలో పోలీసులు ప్రభుత్వ నిఘా సంస్థల కు బెదరకుండా, తనిఖీలకు వచ్చిన పోలీసులకు ధైర్యంగా సమాధానాలు చెప్పి విప్లవోద్యమ నాయకులను కాపాడు కోవడంలో కీలక పాత్ర పోషించారు. అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ నరసమ్మ పెద్ద కుమారుడు స్వర్ణ సుబ్బారావు తన విద్యార్థి దశ నుంచే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ ) రైతు కూలీ సంఘం తదితర విప్లవ ప్రజా సంఘాల రాష్ట్రస్థాయి బాధ్యతలలో పనిచేశారు. ఆ నేపథ్యంలో అనేక సందర్భాలలో సిపిఐ (ఎంఎల్ న్యూ డెమొక్రసీ) పార్టీ నిర్మాత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్( రవన్న), కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి( ఎల్లన్న), గాదె మాధవరెడ్డి, ఝాన్సీక్క, తదితర విప్లవోద్యమ నాయకులు ఆ ఇంట్లో ఆశ్రయం పొందారు. స్వర్ణ నరసమ్మ అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా ఎంతో ఆప్యాయంగా అప్పటికప్పుడు వంట చేసి ఒక మాతృమూర్తిగా వారందరినీ ఆదరించారు. ఆమె మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు బంధుమిత్రులు పెద్దగోపతి స్థానిక ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసిన బర్లగూడెం సర్పంచ్ కిషన్

కామేపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్ ఆదివారంశంకుస్థాపన చేశారు. పంచాయతీ 3వ,వా ర్డు పరిధిలోని మాజీ వార్డు సభ్యులు ధరావత్ సురేష్ తదితరుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, లబ్ధిదారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన గిరిజన కళాశాల విద్యార్థినులు...

కొణిజర్ల జూన్ 07(ప్రభాత వార్త) :
బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపిఈడి)లో తమ కళశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె రజని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో డిగ్రీ బీకాం కంప్యూటర్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎం శిరీష రాష్ట్ర స్థాయి 11వ ర్యాంక్ సాధించగా బీకాం కంప్యూటర్ సీఏ చదువుతున్న డి ఉమ 243వ ర్యాంకు బీఏ ఫైనలియర్ చదువుతున్న బి అఖిల 396వ ర్యాంకు బీఏ ఫైనలియర్ చదువుతున్న పి ఇందు 447 వ ర్యాంక్ బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న ప్రమీల 592 వ ర్యాంక్ బీకాం సీఏ చదువుతున్న కె సౌమ్య 1013వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. బీఈడిలో అర్హత ప్రవేశ పరీక్షలలో తమ కళశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాం కులు సాధించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించిన ఫిజికల్ డైరెక్టర్ బి రమ్య ను ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందించారు.









# సర్ ప్రక్రియలో నిర్లక్ష్యం తగదు

## అర్హత కలిగిన ప్రతీ ఓటరు జాబితాలో ఉండాల్సిందే

## నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడి

నేలకొండపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):
ఓటరు ప్రత్యేక సవరణ కార్యక్రమం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం తగదని నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు.



ఆదివారం నేలకొండపల్లి నందు బిఎల్ఏ లకు సర్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం, రాజేశ్వరపురం గ్రామం లోని సర్ కార్యక్రమంను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మండల తాహసీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు సర్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. బీఎల్ఏ లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి సేకరించాలని సూచించారు. వలసలు, మరణించిన, డబుల్ ఓటర్ల తొలగింపు కోసమే తప్ప, అర్హులను తొలగించేందుకు ఎంత మాత్రం కాదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతీ ఓటరు పేరు జాబితాలో ఉంటుందని చెప్పారు. ఆధార్ కార్డు గుర్తింపుకు మాత్రమే పరిగణించాలని, పుట్టిన తేది నిర్ధారణకు ఇతర పత్రాలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్ పెక్టర్ ఆలస్యం మధుసూధన్ రావు, అల్లం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సందడి

నేలకొండపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త)
నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ సందడి నెలకొంది. ఆచార్లగూడెం గ్రామంలో గంగమ్మ



తల్లికి బోనాల పండగను నిర్వహించారు. గ్రామంలో మహిళలు బోనాలను ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. దేవాలయం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు లిక్కి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాయగూడెం గ్రామంలో బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, నెలకొండపల్లి పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ తీగ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

## లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి

## విద్యపై పెట్టే ప్రతి రూపాయి.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బోనకల్, ప్రభాతవార్త

రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి**

నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి



తెలుసుకున్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను (కాంట్రాక్టర్లను) ఆదేశించారు.

ఆలోచనే ఒక పెట్టుబడి!విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి



భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు. గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకురావాలని గుత్తేదారులకు డిప్యూటీ సీ ఎం స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిమ్ దివాకర్. డి ఇ నాగేశ్వరరావు. తాసిల్దార్సి హెచ్ సుధాకర్. ఏ ఈ.బి నాగేశ్వ రావు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కర్నాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు



## అధికారులు సకాలంలో హాజరు కావాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, జూన్ 7 ప్రభాతవార్త:

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమ వుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# హాస్టల్ వార్డెనా..!! రాజకీయ నాయకుడా..!?

## రాజకీయ రంగులు పూసుకున్న ఉద్యోగి...

## నేను ఆడా ఉంటా.. ఈడా ఉంటా అంటున్న వైనం...

## హాస్టల్ వార్డెన్కు అండగా అధికారపార్టీ...

## అటు రాజకీయం... ఇటు అధికారం అతని నైజం..

కొత్తగూడెం, జూన్ 7 ప్రభాతవార్త

అంతా నా ఇష్టం... నేను అనుకున్నది చేస్తా... ఇటు రాజకీయాలు చేస్తా అటు సర్కారీ నౌకరి చేస్తా.. అంటూ ఓ హాస్టల్ వార్డెన్ ప్రవహిస్తాను తీరు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చని అంశంగా మారుతుంది. తన భార్యను సర్పంచ్ గా గెలిపించాలని అత్యుత్సాహంతో తాను ఒక ప్రభుత్వ ఉద్యోగి అని మర్చిపోయి పార్టీ కండువా కప్పుకొని తాను ఒక నాయకుడిని నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొనడం పై పలు విమర్శలు వస్తున్నాయి అధికార పార్టీకి కొమ్ము కాస్తూ తన ఉద్యోగ ధర్మాన్ని సైతం విడనాడి సదరు వాడి ప్రవర్తించిన తీరు ఇప్పుడు సర్వత్రా చర్య అంశంగా మారింది. అటు రాజకీయం ఇటు అధికారం రెండు తనకు కావాలని తన భార్య సర్పంచ్ అయితే పెత్తనం తన చేతికి వచ్చిందని అత్యుత్సాహంతో ఓ ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన తీరుపై సుమారు 6 నెలల కాలం గడిచిన శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని సహుద్యోగులు చర్చించుకుంటున్నారు. అటు ప్రభుత్వ ఉద్యోగిగా ఇటు రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ తనపై ఎలాంటి ఫిర్యాదులు ఆరోపణలు వచ్చిన అధికార పార్టీ అండగా నిలుస్తుందని అహంకారంతో సదరు హాస్టల్ వార్డెన్ తీరుపై అందరూ ఆరోపణలు చేస్తున్నారు.

**నేను ఆడాఉంటా.. ఈడ ఉంటా...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ మ్దేవి పల్లి మండలం రేగళ్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న కిషన్ ఓ రాజకీయ నాయకుడిగా పార్టీ కండువా కప్పుకొని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేయడం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. చాలావరకు పార్టీలపై అభిమానం ఉన్నా కానీ ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యక్షంగా ఎలాంటి సభలు సమావేశాలు ర్యాలీలలో పాల్గొనకూడదని నిబంధన ఉంది. పరోక్షంగా పార్టీలకు సపోర్ట్ చేసిన కానీ ప్రత్యక్షంగా ప్రభుత్వ ఉద్యోగులు అధికారులు పార్టీలకు అతీతంగా విధులు నిర్వహిస్తారు కానీ ఇక్కడ మాత్రం హాస్టల్ వార్డెన్ ఏకంగా తాను ఒక ప్రభుత్వ ఉద్యోగి నాని మర్చిపోయి తన భార్య గెలిచిందని సంతోషంలో పార్టీ కండువాలు కప్పుకొని రాయి రాజకీయ నాయకుడిలా ప్రవర్తిం చడం అందరిని విస్మాన్ని గురిచేసింది. ఈ అంశంపై పలువురు ఐటిడిఏపిఓకు ఫిర్యాదు చేసి నట్లు కూడా తెలుస్తోంది. అయినా కానీ సదరు వార్డెన్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంచి వేస్తున్నారు అంతుచిక్కని ప్రశ్నగా ఇప్పుడు మారింది.

**చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజ...**

రేగళ్ల హాస్టల్ వార్డెన్ గా చేస్తున్న కిషన్ తన భార్య లక్ష్మీ మ్దేవి పల్లి మండలం ప్రశాంతినగర్ సర్పంచ్ గా డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేశారు కాంగ్రెస్ పార్టీ తరపున నిలిచి సర్పంచ్ గా గెలుపొందడంతో తన భార్య విజయం సాధించిందన్న సంతోషంలో తాను ఒక ప్రభుత్వ ఉద్యోగినని మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ కండువాకప్పుకొని జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేయడం సర్వత్ర చర్చిని అంశంగా మారింది ఏ విషయంపై సంబంధిత అధికారులకు పలువురు ఫిర్యాదులు చేసినా కానీ అధికార పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులు సదరు వార్డెన్ కు అండగా నిలుస్తున్నారని ఆరు పనులు వినిపిస్తున్నాయి అందుకే సంబంధిత అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

**తమకేమీ తెలియవని చెప్తున్నా అధికారులు...**

హాస్టల్ వార్డెన్ కిషన్ సర్పంచ్ ఎన్నికల సమయంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో పార్టీ కండువా కప్పుకొని జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేసిన వీడియో ఫుటేజ్ ఆధారాలు ఉన్నా కానీ సంబంధిత అధికారులు తమకేమీ తెలియదని తమకు ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏటిడబ్ల్యూఓ ను వివరణ కోరగా.. సదరు వార్డెన్ అధికార పార్టీ కండువాలు కప్పుకొని ర్యాలీలో పాల్గొనడంపై సిపిఐ పార్టీ నాయకులు ఐటీడీఏ పిఓ కు ఫిర్యాదు చేశారని అన్నారు. ఎన్నికలు జరిగిన సమయంలో విధి నిర్వహణలో ఉన్న డిడి అశోక్ను వివరణ కోరగా ఇందుకు సంబంధించి తనకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తమకు అసలు ఈ విషయం గురించి తెలియదని సమాధానం ఇచ్చారు. ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారిని చందనను వివరణ కోరగా తాను విధుల్లో చేరి రెండు రోజులే అవుతుందని ఈ విషయం గురించి తన పూర్తిగా తెలియదని తాను వచ్చినప్పటి నుంచి ఈ అంశానికి సంబంధించిన ఫైలు కూడా చూడలేదని చెప్పడం కొసమెరుపు.

# బాల, బాలికలు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలి

## స్పెషల్ బ్రాంచ్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

కొత్తగూడెం టౌన్, జూన్ 7 ప్రభాతవార్త



జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శ్రీ ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడమైదానంలో 40 రోజుల పాటు కొనసాగిన రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. పరిసర ప్రాంతాలకు చెందిన 50 మంది బాల, బాలికలు ఈ రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనగా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన బాల,బాలికలకు జిల్లా స్థాయిలో వివిధ కేటగిరీలలో రెజ్లింగ్ పోటీలను నిర్వహించి సత్తా చాటిన అత్యంత ప్రతిభ కనబరిచి బాల, బాలికలు గెలుపొందగా వారికి పతకాలను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల, బాలికలంతా చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని బాల, బాలికలు, యువతీ, యువకులు క్రీడల్లో రాణించి ప్రభుత్వం కల్పిస్తున్న ఉన్నత విద్యరిజర్వేషన్, ఉద్యోగ రిజర్వేషన్లు పొంది మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే క్రీడల్లో కూడా ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొంది జిల్లా ఖ్యాతిని చాటాలని సూచించారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరం ఇంచార్జ్ పెదపాటి కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసం ప్రవలిక, ఉప సర్పంచ్ పొట్రియ లక్ష్మి, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెలభూపేష్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, గుగులోతు కృష్ణ, బోడ గణేష్, పలువురు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.